క్లుప్తంగా

పోలీస్ కుటుంబానికి ఆర్థిక భరోసా



చేయూత చెక్కు అందిస్తున్న ఎస్పీ

నల్లగొండ : కనగల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హెడ్ కానిస్టేబుల్ సైదులు సతీమణి లక్ష్మీకి చేయూత ద్వారా రెండు లక్షల రూపాయల విలువ గల చెక్కును ఎస్పీ శరత్‌చంద్ర పవార్ బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న మల్లికార్జున్‌రెడ్డి

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో ఇటీవల కోలాటం భజన నేర్చుకున్న సుమారు 80 మంది మహిళలకు రేగట్టే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్‌లు మల్గ బాలకృష్ణ, రమణ, దాసోజు శంకరచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

గట్టుప్పల్: మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్టపోతుల నర్సింహ వర్ధంతిని బుధవారం ఆ గ్రామంలో నిర్వహించారు, ఈ సందర్భంగా నర్సింహ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దైంద బీరప్ప, బట్టపోతుల ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు షేక్ నూర్ మహ్మద్, బాలం మహేష్, పర్సగోని యాదగిరి, భీమనపల్లి యాదయ్య, రావుల యాదగిరి, లింగస్వామి, వెంకటయ్య పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : పట్టణంలోని వీటీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దికొండ గోపాల్‌రావు–ధనమ్మ కుమార్తె వివాహ ఖర్చుల కోసం బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్‌కు ఆర్థికసాయం

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లిలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే మూసీ జూనియర్ కళాశాలలో స్కావెంజర్‌గా పనిచేస్తున్న కోక సునీత అనారోగ్యంతో నకిరేకల్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న కళాశాల బృందం బుధవారం ఆమెను పరామర్శించి రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్, శివశంకర్, సురేష్, శ్రీనివాస్, ప్రియాంక, కంబాలపల్లి శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

నార్కట్‌పల్లి : సీపీఐ (ఎం) జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బుధవారం నార్కట్‌పల్లిలో సీపీఐ (ఎం) మండల నాయకులు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, సైదులు, లింగయ్య, మహమ్మద్, కృష్ణ, గిరి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం

కట్టంగూర్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో బుధవారం ఓ ప్రైవేటు ఫంక్షన్‌కు హాజరైంది. హైదరాబాద్ నుంచి వెళ్తూ మార్గమధ్యలోని కట్టంగూర్‌లో కాసేపు ఆగింది. కవితకు యూపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ గుండాల మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు శాలువా కప్పి స్వాగతం పలికారు. తండు సోమయ్య, శ్రీను, శివ, అజయ్ పాల్గొన్నారు.

సంచార పశు వైద్యశాలకు మందులేవీ!

- తొమ్మిది నెలలుగా నిలిచిన సరఫరా
- ప్రైవేటుగా కొనుగోలు చేస్తున్న రైతులు
- పట్టించుకోని ప్రభుత్వం
- సిబ్బందికి కూడా అందని వేతనాలు



సంచార పశు వైద్యశాల

గట్టుప్పల్ : పశువులకు, జీవాలకు ఇంటి వద్దనే వైద్యం అందించే సంచార పశు వైద్యశాలకు తొమ్మిది నెలలుగా మందుల సరఫరా నిలిచిపోయింది. రైతులు ఫోన్ చేస్తే సిబ్బంది వాహనంతో వచ్చి పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు లేవని చీటీలు రాసిచ్చి వెళ్లిపోతున్నారు. చీటీపై రాసిన మందులు బయట దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మందులు జిల్లా కేంద్రం, హైదరాబాద్ ప్రాంతాల్లో దొరికినా.. దూర భారంతో ఖర్చులు పెరిగి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. 1962 నంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటికి వచ్చి వైద్యం చేసి, ఉచితంగా మందులు ఇచ్చేవారని, 9 నెలలుగా మందులు లేవని సంచార వైద్య సిబ్బంది చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

పశువులకు సకాలంలో ఇంటి వద్దనే వైద్యం అందిస్తే రైతులకు మేలు జరగడంతోపాటు ఆర్థిక భారం తగ్గుతుందని ఆనాటి ప్రభుత్వం 2017 లో సంచార పశువైద్యశాల పేరుతో ఓ వాహనం (అంబులెన్స్)ను ఏర్పాటు చేసింది. 1962 నంబర్‌కు ఫోన్ చేసి అడ్రస్ చెబితే అక్కడికే అంబులెన్స్, వైద్య సిబ్బంది వచ్చి వైద్యం అందించి ఉచితంగా మందులు అందజేస్తారు. ఆ జీవాలకు మెరుగయ్యే వరకు వైద్య బృందం పర్యవేక్షణ ఉంటుంది. సుమారుగా 9 నెలలుగా సంచార పశు వైద్యశాలకు మందుల సరఫరా ఆగిపోయింది.

నియోజకవర్గానికి ఒక వాహనం

మూగ జీవాలకు ఇంటివద్దనే వైద్యం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ఓ వాహనం (అంబులెన్స్) ను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందుకుగాను ప్రతి వాహనానికి ఓ డాక్టర్ తోపాటు అసిస్టెంట్, డ్రైవర్, హెల్పర్‌ను నియమించింది. జిల్లావ్యాప్తంగా ఆరు వాహనాలు ఉండగా, ఇందుకుగాను 24 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గానికి చెందిన వాహనం చండూరు పట్టణంలో ఉంది. ఈ వాహనంపై నలుగురు సిబ్బంది నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాలకు సేవలు అందిస్తున్నారు. సిబ్బందికి 3 నెలలుగా వేతనాలు అందక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

మందులు బయట తెచ్చుకోమన్నారు



మాకు వందకుపైగా గొర్లు ఉన్నాయి. గొర్లకు బెందులు రావడంతో 1962 నంబర్‌కు ఫోన్ చేశా. వాహనం వచ్చింది. డాక్టర్ చూసి సూదులు, మందులు వేస్తే తగ్గుతుందని, బయట తెచ్చుకోమని చీటి రాసిచ్చారు. మందులు ఉచితంగా ఎందుకు ఇవ్వరని అడిగితే.. మాకు మందులు రావడం లేదని చెబుతున్నారు.

–వట్టి అయ్యన్న, జోగిగూడెం

మందుల చీటి రాసిచ్చారు



మా ఎద్దు మూడు రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతోంది. 1962 నంబర్‌కు ఫోన్ చేస్తే అంబులెన్స్ వచ్చింది. ఎద్దును పరీక్షించి మందులు బయట తెచ్చుకోవాలని చీటి రాసిచ్చారు. ఉచితంగా ఎందుకివ్వరని అడిగితే.. మందులు రావడం లేదని చెబున్నారు. మందులు ఎక్కడ తెచ్చుకోవాలో తెలియడం లేదు.

–ఉంగరం నర్సింహ, జోగిగూడెం

మెడిసిన్ ఇండెంట్ లేదు

మూడేళ్లుగా సంచార పశు వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్నా. నెలలుగా మెడిసిన్ ఇండెంట్ లేదు. రైతులు ఫోన్ చేస్తే సకాలంలో స్పందించి వెళ్తున్నాం. మందులు లేవని చెప్తే ఊరుకోవడం లేదు. చీటి రాసి తెచ్చుకోమంటే ఉచితంగా మందులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తున్నారు. మాకు మూడు నెలలుగా వేతనాలు లేవు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే మందులు, వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలి.

– మహేందర్‌రెడ్డి, సంచార పశు వైద్యాధికారి

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ఎమ్మెల్యే మందుల సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో 365వ నంబర్ జాతీయ రహదారి వెంట రామసముద్రం చెరువు కట్ట అంచున మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను పెంచడం వల్ల పర్యావరణం రక్షింపబడుతుందని, ఫలితంగా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు.

రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

మాధారంకలాన్‌లో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మొదటగా ఊట్కూరు వద్ద వరద నీటి ప్రవాహంతో నిండి ఉన్న కాజ్‌వేను పరిశీలించారు. అదేవిధంగా ఇటీవల భారీ వర్షానికి దెబ్బతిన్న ఊట్కూరు–బండమీదిగూడెం మెటల్ రోడ్డును పరిశీలించారు. రోడ్డు దుస్థితిని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్ళూరి మురళి, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏపీఓ జంగమ్మ, నకిరేకల్ సర్కిల్ ఎక్సైజ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కార్యదర్శి గూని వెంకటయ్య, మాజీ జెడ్పీటీసీ నోముల వెంకన్న, మాజీ ఎంపీటీసీ నోముల జనార్దన్, చింత ధనుంజయ్య, ఇందనూరి శ్రీను, దేవేందర్, సైదులు, పరుశురాములు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



నల్లగొండ టౌన్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం స్థానిక సుభాష్ విగ్రహం వద్ద రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ, ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, సామ్రాజ్యవాద విధానాలపై ఉద్యమించాలన్నారు. ట్రంప్ ఇష్టం వచ్చినట్లుగా భారత్‌పై పన్నులు వేస్తుంటే ప్రధాని నరేంద్రమోదీ లొంగిపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, కుంభం కృష్ణారెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, సరోజ, మన్నె భిక్షం, నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నర్సింహ, వెంకట్‌రెడ్డి, అంజయ్య, బుచ్చిరెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, గురిజ రామచంద్రం, వీరస్వామి, కెఎస్‌రెడ్డి, దొనకొండ వెంకన్న, యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో..

నకిరేకల్ : భారత్ నుంచి బహుళ జాతి కంపెనీలు వైదొలగాలని, భారత్‌పై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో బుధవారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, గజ్జి రవి, పుట్ట సత్యం, మామడోజు వెంకన్న, బండారి వెంకన్న పిట్టల అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

భారత్‌పై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయాలని కోరుతూ నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రైతు విభాగం మహిళా కన్వీనర్ కందాల ప్రమీలా, నాయకులు యానాల కృష్ణారెడ్డి, వెంకటరమణరెడ్డి, గింజల లక్ష్మీ, స్వరూప, పరమప్ప, మర్రి ఎల్లయ్య, కప్పల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: భారతదేశం నుంచి బహుళజాతి కంపెనీలు వైదొలగాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్(అఖిల భారత రైతుకూలి సంఘం) ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో అమెరికా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అంబటి వెంకటేశం, చింతల ప్రభాకర్, నంద ప్రవీణ్, నర్సింహ, వెలిషమ్మ, మరియమ్మ, వజ్రమ్మ, సునిత, రత్నమ్మ, నారమ్మ, యశోద, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

మునుగోడు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తోందని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు చాపల శ్రీను ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకురావడంపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారం మునుగోడులో కార్మికులు, రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య, అందుగుల నరేష్, శిరగోని మారయ్య, పందుల చిన్న నర్సింహ, మాలాద్రి, బొల్లు సైదులు, మందుల వెంకన్న, ఈద సైదులు, నర్సింహ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు బలోపేతం కావాలి



మునుగోడు: మాట్లాడుతున్న ఏపీఎం భాస్కర్

కట్టంగూర్ : స్వయం సహాయక సంఘాల బలోపేతం కావాలనిఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు అన్నారు. బుధవారం కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కోసం గ్రామ సంఘం పదాధికారులకు, వీఓఏలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం డి.రాములు, ఏపీఓ కడెం రాంమోహన్, పీహెచ్‌సీ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం పోలగోని ప్రభాకర్‌గౌడ్ కోరారు. నకిరేకల్‌లోని మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం వృద్ధ మహిళా సంఘాలు, దివ్యాంగుల సంఘాలు, కిశోర్ బాలికల సంఘాల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీసీలు కొండ మట్టయ్య, పద్మ, యశోద, మంగినపల్లి స్వరూప తదితరులు పాల్గొన్నార

ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన

మునుగోడు: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం జి.భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు, వీఓఏలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని 60 ఏళ్లు పైబడిన మహిళలు, దివ్యాంగ మహిళలు, కిశోర బాలికలు వేర్వేరుగా సంఘాలు ఏర్పాటు చేసికుని ప్రభుత్వం అందించే రాయితీ రుణాలు పొందాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాధ, సీసీలు శ్రీను, అంజయ్య, శంకరయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30లోపు సంఘాల ఏర్పాటు

మర్రిగూడ : అన్ని వయస్సుల వారికి ఈ నెల 30లోపు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి మాధవి, కోశాధికారి అనూష, గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సీసీలు భారతమ్మ, కిషన్, నరసింహ, శ్రీశైలం, వీవోఏలు పాల్గొన్నారు..

మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నల్లగొండ : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నా పోస్టర్‌ను బుధవారం నల్లగొండ పట్టణంలో యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాళం నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, శేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు తిరందాసు సత్తయ్య, పంచాయతీరాజ్ మాస పత్రిక సబ్ ఎడిటర్ వెంకట్‌రెడ్డి, భిక్షం గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న శేషిలేటి వాగు

నాంపల్లి : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నాంపల్లి మండలంలోని రాందాస్‌తండా సమీపంలో ఉన్న శేషిలేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. చండూర్, నాంపల్లి మండలాలకు ప్రధాన రోడ్డుగా మధ్యలో ఈ వాగు పారుతోంది. దీంతో బుధవారం వాహనాలను 6గంటల పాటు పోలీసులు నిలిపివేశారు. మధ్యాహ్న సమయంలో బస్సుల రాకపోకలు జరిగాయి. మిగతా ఏ వాహనాలను కూడా పోలీసులు ఆ రోడ్డుపై నుంచి వెళ్లకుండా నిలిపివేశారు. నాంపల్లి, కేతపల్లి, పసునూర్ గ్రామాల్లో కుంటలు నీటితో నిండిపోయాయి. ఉప్పరిగూడెంలో పొలాలు నీట మునిగాయి. ఈ వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవడం లేదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడల్లా తమకు బాధలు తప్పడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.

కాళికామాతకు విద్యార్థుల బోనాలు



బోనాలు సమర్పించేందుకు వచ్చిన విద్యార్థులు

నకిరేకల్ : పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు బుధవారం సంతోష్‌నగర్ శ్రీ కాళికామాత ఆలయంలో బాలల బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పోతురాజు వేశధారణతో అలరించారు. సంప్రదాయబద్ధంగా బాలికలు బోనాలతో వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మదేవర రవిశంకర్, పాఠశాల డైరెక్టర్ వి.యశ్వంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన



నల్లగొండ టూటౌన్ : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నల్లగొండ : మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలోని పాలిటెక్నిక్ కళాశాల ఐటీ హబ్ ఆవరణలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. మాదకద్రవ్యాలు నిర్మూలనపై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ రమేష్ విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, రూరల్ ఎస్ఐ సైదాబాబా, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మిషన్ పరివర్తన్ వలంటీర్లు భరత్, శ్రీకాంత్, పోలీసులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

నల్లగొండ టూటౌన్ : నషాముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా బుధవారం ఎంజీ యూనివర్సిటీలో వివిధ కళాశాలల విద్యార్థులు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కామర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, సైన్స్ కాలేజీ ఇన్‌చార్జ్ డా. రమేష్, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సుధారాణి, జాతీయ సేవా పథకం సమన్వయకర్త మద్దిలేటి పసుపుల, మిర్యాల రమేష్, వార్డెన్ నీలకంఠం శేఖర్, డా.జ్యోతి పాల్గొన్నారు.

కార్యాలయాల ఆవరణలు బురదమయం



ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..

నకిరేకల్ : పట్టణంలో చిన్నపాటి వర్షం కురిసినా వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నీరు నిలుస్తోంది. దీంతో కార్యాలయాలకు వెళ్లే సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో వర్షాలు కురిసినప్పుడు ఈ సమస్యల ఎదురవుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. నకిరేకల్ ఎంపీడీఓ కార్యాలయం భవనం ఆవరణ స్థలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, ఐకేపీ, భవిత విద్యా కేంద్రం, వ్యవసాయ శాఖ, పశు వైద్యశాల, పంచాయరాజ్ డీఈ, ఎమ్మార్సీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యాలయాలు ఉన్నాయి. వర్షాకాలంలో ఆయా కార్యాలయాల సిబ్బందికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రైవేట్ వెహికిల్స్ పార్కింగ్ ఇక్కడే..

ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆయా కార్యాలయాల ఎదుట ఉన్న గుంతల్లో వర్షపు నీరు నిలిచి బురదమయంగా మారింది. మరో వైపు హైదరాబాద్ వైపు ప్రతిరోజు నడిపే ప్రైవేటు వెకిల్స్ వాహనాలను ఇక్కడే పార్కింగ్ చేస్తున్నారు. ప్రైవేటు వెకిల్స్ ఈ బురద గుంతల మీదుగా వెళ్లడంతో వాటి బురద తమపై పడుతోందని కార్యాలయాలకు వచ్చే ప్రజలు పేర్కొంటున్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ స్థలంలో ఏర్పడిన గుంతలను మట్టితో చదును చేసి వర్షం నీరు నిలవకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నకిరేకల్ పంచాయతీరాజ్ కార్యాలయం, పశు వైద్యశాల ఎదుట గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

నాణ్యమైన భోజనం అందించాలి



మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి అన్నారు. చిట్యాల పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌ను మండల ప్రత్యేకాధికారి పి.శ్రావణ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందడం లేదని గుర్తించి తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు. ఈ నేపథ్యంలో బుధవారం డీఈఓ భిక్షపతి చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాకులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవితో మాట్లాడారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంఈఓ పానుగోతు సైదానాయక్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాల మధ్య వాగ్వాదం

నల్లగొండ టూటౌన్ : దేశంలో ఓటు చోరీ జరుగుతోందని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎదుట ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నం చేయగా.. ఏబీవీపీ నాయకులు అడ్డుకున్నారు. ఏబీవీపీ నాయకులు ప్రధాని దిష్టిబొమ్మను లాక్కునే ప్రయత్నం చేశారు. దీంతో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ నాయకుల మధ్య వాగ్వాదం చేసుకుంది. ఈ క్రమంలో విద్యార్థి సంఘాల నాయకుల దుస్తులు చిరిగిపోయాయి. కొందరు విద్యార్థులు ఇరువురికి సర్దిచెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

హమాలీ రేట్లు పెంచాలి

నల్లగొండ టౌన్ : హమాలీ రేట్ల గడువు మే 30న ముగిసినందున జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు పెంచాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు బుధవారం ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ వినతిపత్రం అందజేశారు. అగ్రిమెంట్ గడువు ముగిసి 75 రోజులు కావొస్తున్నప్పటికీ రేట్లు పెంచకపోవడం అన్యాయమన్నారు. కార్యక్రమలో అవురేషి మారయ్య, బొమ్మకంటి లక్ష్మీపతి, వీరబాబు, జగదీష్, అంజయ్య, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

శాలిగౌరారం: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు అన్నారు. శాలిగౌరారం మండలంలోని అడ్లూరు గ్రామంలో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుజిలాల్ శేఖర్ బాబు, ప్రతినిధులు దామెర్ల శ్రీనివాసులు, డెంకెల సత్యనారాయణ, విజన్ టెక్నీషియన్ బంగారు స్వాతి, కాంపు ఇన్‌చార్జ్ బాణాల వీరేంద్రాచారి, పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, బెల్టుల పంపిణీ



తిప్పర్తి : టై, బెల్టులు, షూ అందజేస్తున్న ఎంఈఓ నర్సింహనాయక్, దాత బద్దం సుధీర్



శాలిగౌరారం: షూ, బెల్ట్, టైలు అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ ఉపేందర్‌గౌడ్

తిప్పర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, నూకలవారిగూడం పాఠశాలలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు షూ, టై, బెల్టులు, ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యాక్రమంలో ఎంఈఓ నర్సింహనాయక్, జనని ఫౌండేషన్ చైర్మన్ బద్దం సుధీర్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, గుండు శ్రీను, వంగూరి గిరి, సైదులు, జావీద్, లక్ష్మణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

తిప్పర్తి మండలంలోని సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ తీగల మోహన్‌రావు, క్లబ్ అధ్యక్షుడు లింగయ్య, సభ్యులు యాదగిరిరెడ్డి, రామకృష్ణ, అశోక్, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ..

శాలిగౌరారం: మండలంలోని వల్లాల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన 136 మంది విద్యార్థులకు భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం రూ.లక్ష విలువ కలిగిన షూ, బెల్ట్, టైలను ఫౌండేషన్ చైర్మన్ భూపతి ఉపేందర్‌గౌడ్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చింతల నర్సింహ, భూమ అంజయ్య, సట్టు సైదులు, రాగి దావీదు, బొడ్డు పరమేశ్, నాగరాజు, యాదగిరి, మల్లేష్, పరమేశ్,అఖిల్, నరేందర్, వెంకన్న, రాంబాబు, భగత్, వంశీ, శ్రీకాంత్, అక్బర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.